మాస్టరు :—(వ్రాయని విద్యార్థినుద్దేశించి) ఏమిరా నువ్వు వ్యాసము వ్రాయటము లేదు?

విద్యార్థి :—నా పర్సనల్ అసిస్టెంటుగూర్చి వెయిట్ చేస్తున్నాను సార్!

— కె. సింహాచల నాయుడు, నాగూరు.

★ ★ ★

ఒక ఆఫీసరు సెక్రెటరీని తన మోటారు సైకిల్ వెనకాల కూర్చుండబెట్టుకొని నడిపిస్తున్నాడు.

ఆఫీసరు :—ఇదేంటోయ్ సెక్రెటరీ! ఈ మోటారుసైకిల్ త్రోవలో సరిగా నడవడం లేదేమిటి?

ఇంత క్రితంవరకు బాగానే వుందిగా?

సెక్రెటరీ :—అవును సార్! అసలు మీరీ మోటారుసైకిల్‌ను కారులో తీసికెళ్ళద్దంటె విన్నారు కాదు. తస్సాదియ్యా! అప్పట్నించి ఇది కంట్రోలు తప్పిందండి.

—ఎ. ఎం. అయోధ్యారెడ్డి, మిట్టపల్లి.

★

# పెళ్లికట్నం

రచన : శ్రీ నూతి శ్యామసుందర్

నాకు కథలు వ్రాసె అలవాటుంది. అందుకని ప్రతిరోజు ఆఫీసునుంచి రాగానే షికారుకు సముద్రపు ఒడ్డుకొస్తుంటాను. ప్రశాంత వాతావరణము, చల్లనిగాలి, మనసును ఉల్లాస పరుస్తుంటుంది. ఆరోజు ఎప్పటివలె వచ్చి నేనెప్పుడు కూచునె చోట కూచున్నాను, ఎదురుగా సముద్రంహోరు, అలలు ఒక్కొక్కటి వచ్చి పాదాలను స్పృశించిపోతున్నాయి. పసిపిల్లలు ఇసుకలో పిచ్చుక గూళ్ళుకడుతు కేరింతలు కొడుతున్నారు. కొందరు పరుగులు తీస్తున్నారు, అన్ని జంటలతో ఆ ప్రదేశం చాలా ఆనందకరంగా వుంది.

నేను అలా ఆలోచిస్తు ఇసుకలోనె వారిగాను, అలా ఎంతసేపయిందో చెప్పలేను, లేచి చూసేసరికి అందరూ వెళ్ళిపోయారు. చీకటి పడింది. అంతా నిర్మానుష్యంగా వుంది.

Trade Mark




Regd. No. 143922

ప్రతి పేనాలకు సరిపోవు...

సర్జన్ ఇంక్

ఎల్లప్పుడువాడి మీపేనాలను శుభ్రపరచుకోండి.

: తయారించువారు :

P. B. No. 424 Phone : 556

SURGEON INK FACTORY

2-23, Katpadi Road, Virudambut

VELLORE - 632006 (N.A.)

ఆంధ్ర ప్రదేశంలో మా ఏజెంట్లు :—
1. కొవ్వరవారి శోభనాచలం అండ్ సన్స్, "ఆంధ్రా హొసియరి కింగ్"
67, వస్త్రలత - విజయవాడ - (ఎ.పి.)
2. శ్రీ పి. పెంటయ్య, నెం. 75, మదినా బజార్, హైదరాబాదు (ఎ.పి.)
3. శ్రీ గ్రంధి చెంచయ్య అండ్ కంపెని. చీరాల . 523155 (ఎ.పి.)
4. శ్రీ రామకృష్ణ హొసియరి స్టోర్స్
టొబాకో బజార్. సికిందరాబాదు - (ఎ.పి.)




కేబిల్ : "రామ్‌మిల్స్" ఫోన్ : 20234

BUY THE BEST
Toplene
BRIEF & VEST

రామ్ కుమార్ నిట్టింగ్ మిల్స్
తిరుపూరు - 638602.

బోసిగా వుంది. సముద్రంవేపు చూశాను. ప్రశాంతంగా వుంది. చల్లని గాలి నీటిపై నుండి వీస్తు గిలిగింతలు పెడుతుంది. టయిం చూశాను. ఎనిమిదిన్నర కావస్తుంది ఇక వెళ్దామని లేవబోయి సముద్రంవేపు చూశాను, అంతే ఒక్క వుదుటున పరుగెత్తాను. ఎవరో ఒక స్త్రీ ఆత్మహత్యచేసుకోబోతుంది. వెంటనే పరుగెత్తి ఆమెను ఆపాను. 'వొద్దు, వొద్దు నన్నొదలండి, నన్ను చావనీయండి' అంటు గింజుకోసాగింది. ఎందుకండి అంత కష్టమే మొచ్చింది. మీకెందుకు? ఆరుస్తారా, తీరుస్తారా? సాటి మానవునిగా చేతనైన సహాయంచేస్తాను. ఎందుకండి నన్ను చనిపోనివ్వండి. వీల్లేదు మీరు చావటానికి వీల్లేదు. చట్టరీత్యా ఆత్మహత్య మహానేరం. ఏం నేరమండి, చావలేక బ్రతకడంకంటె చనిపోవడం మేలు. వీల్లేదు నేను చావనీయను. రండి నాతో ఏం కష్టం వచ్చింది, చెప్పండి అంటు కొంతదూరం తీసుకొచ్చి కూచోబెట్టాను. చెప్పండి మీరిలా బలవంతంగా ప్రాణాలు బలితీసుకోడానికి కారణం ఏమిటి? మీరే! మీలాంటి మగవారు.

వ్వాట్! నేను క్షణంసేపు ఆశ్చర్యపోయాను అర్థంగాక, వివరంగా చెప్పండి. 'కట్నాల పేరుతో కన్నె పిల్లల జీవితాలను బలిగొనె వాళ్ళున్నంతకాలం, ఆ కట్నాలు ఇవ్వలేని తండ్రుల ఆడపిల్లలకు ఇంతకంటె వేరే గత్యంతరం ఏమిలేదండి' చదువుకునే రోజుల్లో కాలేజిలలో ఉపన్యాసాలివ్వడం, కట్నాలివ్వడం వద్దు, తీసుకోగూడదు అంటు శపథాలు చెయ్యడం, తీరా ఆ సమస్య తమ కెదురయినపుడు, అన్నీ మరిచిపోయి కట్నాలు తీసుకోవడం, దీని వల్ల ఎందరి జీవితాలు బలి అవుతున్నాయో ఆలోచించారా అంటు ఆవేశంగా మాట్లాడసాగింది. నేనలా నోరు వెళ్ళబెట్టిచూస్తుండిపోయాను, నిజమే మరి ఈ వ్యవస్థ ఎన్నడు మారుతుంది. ఇదన్నామాట మీ సమస్య. మీ ఒక్కరి సమస్యే కాదు, దేశంలో ఎందరో ఎదుర్కొంటున్న సమస్య ఇది. దీనికింతగా మీరు ఇదయిపోయి నిండుప్రాణాన్ని బలితీసుకోవడం బాగాలేదండి, ధైర్యంగా నిలబడాలి, చదువుకున్నారు కదా వుద్యోగంచేస్తు, అప్పుడు

(తరువాయి 89వ పేజీలో)

వుండదు. అంతా శూన్య మనిపిస్తుంది. జీవితమంతా వుప్పులేనిపప్పులా చప్పగా వుంటుంది. లేదా ఈ మకిలి సమాజంలోనే మ్రగ్గిపోవాలనే వుంటే, ఈ కుసంస్కారంలోనే క్రుళ్ళిపోవాలనుంటే డబ్బుకు కక్కుర్తిపడి అమ్ముడు పోవాలనే వుంటే తర్వాత నీ యిష్టం' మాస్టరుగారి కంఠం తారస్థాయినందుకోబోయి మళ్ళీ ఒకేసారి శాంతానికొచ్చి—

మధు! నేనిలా అంటున్నానని బాధపడుతున్నావా? కాలం మారిందని అంటారందరూ...కాని వరకట్నాలు, పేరాలు, అలకలు, నిష్ఠురాలు—అన్నీ అలాగే! అసలు మారిందేమిటి! ఈ వరకట్నాలవల్లా, పేరాలువల్లా మధ్య తరగతి కుటుంబీకుల కెంత యిబ్బందో తెలుసా! రొమ్ములపై కుంపటిలా, గొంతుపై గొడ్డలిలా వున్న వయసులోనున్న కూతుర్ల పెళ్ళిచేయలేక ఆత్మహత్యలకు పాల్పడ్డ తండ్రులూ వున్నారు. మధ్యతరగతి కుటుంబాల్లో పుట్టిన శిశువు స్త్రీ అంటేనే వాళ్ళకి వీపుపై వుప్పు బస్తా మోయడం ఆరంభమయిందన్నమాట!... యిదెంత న్యాయం? అసలు సంఘం యిలా ఎందుకు మారింది. అందుకే అన్నారు చలంగారు 'సంఘానికి నీతినిగురించి భావాలు తప్ప నీతిలేద'ని. సంఘాన్ని సంస్కరించడమన్నా వుద్ధరించడమన్నా మీలాంటి యువకులు ముందుకువచ్చి వరకట్నాలు తీసుకోకుండా, మీకు నచ్చిన అమ్మాయిని, ఆమెతో సుఖపడగలననే నమ్మకం కుదిరి పెళ్ళిచేసుకుంటే సంఘాన్ని సంస్కరించిట్లే అని ఒక దీర్ఘ నిట్టూర్పు విడిచారు మాస్టరు.

అప్పటికి చీకటిపడింది. మధు కిరోసిన్ లాంపు ముట్టించి టేబుల్పై పెట్టాడు. లాంపు వెలుగులో మేస్టారుగారి మొఖం వయస్సు తెచ్చినముడతల్లో విషాదం, ధైర్యం కొట్టొచ్చినట్లు కన్పడుతోంది, మధు హృదయాన్ని ముల్లుతో కెలికినట్లయింది, మళ్ళీ కుర్చీలో కూర్చున్నాడు.

బాబు నీ పెళ్ళి విషయం తెలిసినుండీ ఎట్లాగో గొంతులో చేదుతాచ్చాట్లాడినట్లూ ఎనమిది సంవత్సరాల క్రిందట (అంటే నేను ఇచ్చటకి రాకపూర్వం) విషా

(26-వ పేజీ తరువాయి)

తటస్థపడ్డవాణ్ణి పెళ్ళిచేసుకోవాలి. అంటు ఓ ఉచిత సలహా వెసిరేసి కాలరు సర్దుకున్నాను, మంచిదండీ ఇంక వెళ్తాను అంటు లేచింది. నేను లేచి నిలబడ్డాను, ఏవండి అడగడం మరిచాను మీరు ఎవరండి, ఈ వూరేనా, ఏంచేస్తున్నారు అంటు అడిగింది. నేనూ ఒక ఆఫీసులో గుమస్తాగా పనిచేస్తున్నాను, ప్రస్థతానికి నాదీవూరె, నాకు కథలు వ్రాసె అలవాటుంది. అందుకని, ప్రశాంత వాతావరణం కోసం ఏదైనా ప్లాటు దొరక్కపోతుందా అని వస్తానండి, ఈరోజు వెళ్ళిపోయేసరికి మీరు అగుపించారు. మరి మీరు ఇంటికి వెళ్ళాలి, అలాగె వెళ్తానండి. ఇద్దరం రోడ్డువరకు నడిచివచ్చి ఆ తర్వాత చెరోవైపు వెళ్ళిపోయాం.

ఎల్లప్పుడూ...

★ ★

- సిల్వర్ స్టార్ -

బనియన్లనే ఉపయోగించండి.

: తయారించువారు :

Silver Star Hosiery Mills

TIRUPUR - 638601.